

"'. ఇది మీ పాత్ర'' —దర్శకుడు.

''అలాగే...'' —నటి.

''మీరు అచ్చం పిచ్చిదానిలా నటిస్తారనే మీకీ పాత్ర ఇచ్చాం'' —నిర్మాత.

''నీకా సందేహం ... — ''

ఫ్లాట్‌ఫారం మీద ఓ శవం ఉంది. దాని ప్రక్కన పదేళ్ళ కుర్రాడు ఏడుస్తున్నాడు. ఆ శవం చుట్టు చిల్లర డబ్బులు పడున్నాయి.

'ఎవడో దిక్కులేనివాడు చచ్చాడు. దహనం చేయటానికి డబ్బులు వేశారు.' చిల్లరకోసం హొండ్ చిల గ శేదు అయిదు

గ్రుచ్చుకున్నాయి... ఆ కుర్రాడి వైపు చూచింది... వంటిపై చొక్కా లేదు; చినిగిన నిక్కరు; మాసిన తల, జిడ్డువారిన ముఖం... అంతుకు మించి ఉన్న ఒక్క నీడను పోగొట్టుకున్నాననే బాధ.. అంతులేని దుఃఖం. తన చుట్టు ఉన్న ప్రపంచాన్ని చూడలేని స్థితిలో ఉన్నాడు.. తండ్రి ముఖం చూస్తూ విల పిస్తున్నాడు నవతకు దుఃఖం పొంగిపొరలింది... నిలువలేక పోయింది గబగబ వచ్చి కార్లో కూర్చుంది. కారు కదిలింది.

*　　　*　　　*

కారు దిగి ఇంట్లోకి వెళ్లింది నవత.

''మమ్మీ . మమ్మీ ..'' అంటూ సురేష్, రేఖ దగ్గరికి వచ్చారు.

వాళ్ళను చూచింది. నవ్వుతూ, చేతిలో బిస్కెట్లతో ఉన్నారు, రంగు, రంగుల బట్టలతో మెరిసిపోతున్నారు. మమ్మీని చేరుకున్నామనే ఆనందంతో పొంగిపోతున్నారు. . ఫ్లాట్‌ఫారం మీద కుర్రాడు గుర్తుకొచ్చాడు. మళ్లీ దుఃఖం పొంగి పొరలింది . గబగబ పైకి వెళ్లింది

''మమ్మీ... మమ్మీ .'' అంటూ కేకలేశారు సురేష్, రేఖ

''రండి, మనం బయట ఆడుకుందాం'' అంటూ వాళ్ళను బయటకు పిలుచుకెళ్లింది ఆయ.

నవత మంచంమీద పడి భోరున ఏడ్చింది ఆమె హృదయావేదనకు ప్రకృతి కూడ ఏడ్చింది.. మెరుపులు మెరిసాయి, ఉరుములు ఉరిమాయి, వర్షపుధారలు భూమ్యాకాశాలను ఏకం చేశాయి

ఏడ్చి, ఏడ్చి నవత కళ్ళు ఎర్రబడ్డాయి ఎంత ఏడిస్తేనేం ? పోయిన మనిషి రాలేదు. ఇది చిత్రం కాదు మొదటి రీళ్ళలో చనిపోయిన వ్యక్తి చివరి రీళ్ళలో బ్రతకటానికి ఇది జీవితం. సత్యం... ఒకసారి మరలిపోయిన వ్యక్తి మళ్లీ రాదు.

హృదయం దుఃఖంతో నిండిపోయింది అమితమైన బాధ . తాను భరించలేదు. . ఇది శాప సే ! నిజమే ! . లోకమంటే ఏమిటో భగవంతుని రూపం కనిపించే బాబుదే !!

గానొక నటి, లోకం దృష్టిలో —మంచికి పేరు. కాని, తానొక పాపాత్మురాలు, నిజ లో... తనకు దయ, జాలి, కరుణ ఇవేమి చూపుతున్నదంతా వట్టి నటనే... అభి లు నిజమని నమ్మారు... కాని, వారు నా నిజ ం తెలిసిన తరువాత ఇంతకన్నా హీనంగా స్తారు ఏ నోటి నుండి పొగిడారో, అందలం క్కించారో. ఆ నోటినుండే ద్వేషిస్తారు, గడ్డిపోచ కన్నా హీనంగా చూస్తారు. వారి మాటలు తాను వినగలదా ?. భరించగలదా ? సత్యం ఎవరికి తెలుసు ?. . తన గత జీవితం ఎందరికి తెలుసు? .. సినిమా రీళ్ళలా ఆమె జీవితం ఆరేళ్ళు వెనక్కు వెళ్లింది

*　　　*　　　*

''నళినీ ! నీవు నటివి అవుతావంటే నాకు అభ్యంతరం లేదు. కాని, నటిగా ఎంత పేరు తెచ్చుకుంటావో, ఆ వాతావరణమే నిన్ను అంతటి ...ానికి దారి చూపుతుంది అప్పుడు మన ఇద్దరి అడ్డుగోడలు నిలుస్తాయి'' —గోపాల్.

# న వ త

"అంత మాట అనకండి. నేను సినిమా నటిగా కావాలని ఆశించింది. మీ కోసం, మన బాబుకోసం. ఉద్యోగం కోసం ప్రయత్నం చేయడమే కాని, దొరకటం సులభం కాదు... కడుపునిండా తినటానికి తిండిలేదు. మన మెలాగో సర్దుకోగలము. కాని, బాబు ముఖం చూడండి, వేళకు అన్నం లేక ఎలా ఉన్నాడో!... చదువు ఎలాగో లేదు. ఉన్న ఈ పాటి అందాన్ని సద్వినియోగం చేసుకుంటాను. నా మీద నమ్మకం లేకపోతే చెప్పండి మానేస్తాను" — నళిని.

"నీ మీద నమ్మకం లేకకాదు నళిని. ఆ వాతావరణమే నీలో మార్పును తెస్తాయి. అవే పతనానికి దారి తీస్తాయి."

"అలా ఎన్నడు అనుకోకండి. అన్నిట్లోలాగే, ఈ రంగంలో మంచి, చెడూ రెండూ ఉంటాయి. మంచిని గ్రహించి, చెడుమ వదలివేయటం నేర్చుకుంటే సరి!"

"సరే... నీ ఇష్టం"

"మీరు అంగీకరిస్తారని నాకు తెలుసండి. రేపు రాజాగారు స్టుడియోకు రమ్మన్నారు. స్క్రీన్ టెస్ట్ చేస్తారట, ఇద్దరం వెళ్దామండి."

*  *  *

కాలగతిలో రెండేళ్ళు గడిచాయి... నళిని, నవతగా పేరు మార్చుకుంది... నటించిన చిత్రాలన్నీ విజయవంతం అయ్యాయి... ఎంతోమంది ప్రేక్షకులకు అభిమాన నటి అయింది...

ఒక రోజు —

"ఎక్కడికి నళిని అంత ముస్తాబు చేసుకున్నావ్ ?" — గోపాల్.

"సుకుమారుగారు పార్టీకి పిలిచారు ... వెళ్తున్నా" —

"ఎవరు ?... నీతో చాల చిత్రాలలో నటించారే, అతనా ?..."

"అవునండి. నేనంటే అతనికి ఎంతో అభిమానం. నన్ను మరీ, మరీ రమ్మన్నారు."

...కారు శబ్దం విని నిట్టూర్చాడు గోపాల్.

*  *  *

మరో రోజు.

రాత్రి పన్నెండు అయింది. పోర్టికోలో కారు ఆగింది. శబ్దానికి మగత నిద్రలో ఉన్న గోపాల్ మేల్కొన్నాడు. క్రిందికి దిగాడు. పనిమనిషి తలుపు తెరిచింది. నవత తూలుతూ వచ్చింది. గోపాల్ తదేకంగా చూశాడు... మాసిన బట్టలు, రేగిన జుట్టు — ఆమె స్థితి తెలుసుకున్నాడు.

"మీరింకా పడుకోలేదా ?..." తడబడింది.

"ఆఁ... కారు శబ్దం విని వచ్చాను. ఎక్కడికెళ్ళావ్ నళిని ?"

"సుకుమారు ఇంటికి. పార్టీ ఇచ్చారు..." అంటూ మేడ మెట్లెక్కింది.

నవత వెళ్ళినవైపు చూస్తూ నిలబడిపోయాడు గోపాల్.

*  *  *

"మీతో ఓ విషయం మాట్లాడాలండి"— నవత.

"నాకు తెలుసు" — గోపాల్.

"ఏమిటి ?"

"నీ సెక్రటరీ చెప్పాడు."

"మరి, మీ అభిప్రాయం ?"

"నా అభిప్రాయం ఎలా ఉన్నా జరిగేది జరగక మానదు... చూడు నళిని, నీవు సినిమాలో చేరక ముందు ఒక విషయం చెప్పాను గుర్తుందా ?... పతనం అవుతావని. కాని, నీవు నెగ్గుతానన్నావ్... ఓడిపోయావు. ఆశించిన వారందరికీ ఆనందాన్ని అందించావ్. నేడు ఆ సుకుమారును వివాహం జేసుకుంటానన్నావ్... నేను అభ్యంతరం ఎలా చెప్పగలను ? తెడ్డు తెగిన నావ ఏ దరి చేరినా ఒకటే... కాని, మునిగిపోకుండా కాపాడుకోవాలి. నీవు బాబు కోసం, నా కోసం ఇస్తానన్నా మేడ, కారు, డబ్బు నా కనవసరం. నేను జీవించి ఉండగా బాబు అనాధ కాలేడు, కాడు... నా రెక్కలు ముక్కలైనా సరే పెంచి పెద్దవాణ్ని చేస్తాను. నీ కొడుకుగా కాదు. నా బిడ్డగా! నేటినుండి వాడికి తల్లి లేదు. నేనే తల్లి దండ్రి సర్వస్వం... వస్తాను..." బాబుతో వెళ్ళిపోయాడు గోపాల్.

చేతిలో విడాకుల కాగితం చూస్తూ ఉండిపోయింది నవత.

*  *  *

జరిగిన కథ మదిలో మెదిలేసరికి కళ్ళలో కన్నీరు నిండాయి. పట్టుదలతో ఆనాడు వెళ్ళిపోయారు. నేడు... అనాధలా దిక్కులేని చావు చచ్చారు... దీనికంతకు కారణం తాను. తాను సర్వభోగాలు అనుభవిస్తూ, కన్నబిడ్డను ముష్టివాణ్ణిగ వీధుల్లోకి తరిమింది. తాను తిని మిగిలింది వీధుల్లోకి విసిరింది. ఆ విసిరిన దానికోసం ప్రాకులాడే పిల్లల్లో తన కొడుకూ ఒకడు... ఏ కన్నతల్లికీ ఇంతకంటే శోభ ఉండదు.

తన కొడుకు దూరంగా ఎందుకుండాలి ?... ఇప్పుడైనా తన తల్లి ఎవరో తెలుసుకోవాలి... దుఃఖంతో అల్లాడిపోతున్నవానికి 'నేనే నీ తల్లి' నని వడిలో కూర్చోబెట్టుకోవాలి... వాడిలో కలిగే ఆనందాన్ని చూడాలి... తనకూ తల్లి ఉందని పొంగిపోతాడు... అవును తాను బాబును చూడాలి. లోకం దృష్టిలో తనకు ఇద్దరు బిడ్డలు. కాని, నేటినుండి ముగ్గురు'... గబగబ గదిలో నుండి బయటకు వచ్చింది. వీధి గుమ్మంలో సుకుమారు తూలుతూ వస్తున్నాడు. సహాయ నటి సహాయం చేస్తుంది. ఇద్దరూ గదిలోకి వెళ్ళారు.

నవత ఇదేమి గమనించలేదు... బాబును చూడాలి... అంతే... వర్షం కురుస్తుంది, మెరుపులు మెరుస్తున్నాయి, మేఘాలు గర్జిస్తున్నాయి... కారును రోడ్డుమీదికి పరుగెత్తించింది... రివ్వున వచ్చి ఓ లారి ఢీకుంది... జనం మూగారు.

*  *  *

హాస్పటల్ ముందు అనేక కార్లు నిల్చున్నాయ్. అనేకమంది గుంపులుగా ఉన్నారు. అందరి ముఖంలోను ఆందోళన... ఏదో తెలుసుకోవాలనే ఆతృత.

డాక్టర్ బయటికి వచ్చారు. అందరూ అతనివైపు చూశారు... అందరిలోను ఆతృత... ప్రఖ్యాత సినిమా నటి నవతకు ఎలా ఉందో?... అందరిలోను ఇదే ప్రశ్న...

"ఆమెకు మతి చలించింది" లోపలికి వెళ్ళిపోయారు డాక్టర్.

అందరూ వెనక్కు మళ్ళారు.

సగం పిక్చర్ తీసిన నిర్మాతలు నిర్జీవులయ్యారు.

అభిమానులు కంట తడి పెట్టారు.

"తరువాతి చిత్రంలో పిచ్చి పాత్ర. కాని, నిజంగా పిచ్చిదైపోయింది"—వాపోయాడు డైరెక్టర్.

సుకుమారు సినిమాలోని నటనను రిపీట్ చేశాడు.

